బీఆర్ఎస్ నాయకుడికి మాజీ మంత్రి పరామర్శ



గుమ్మడంలో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, జూన్ 15: పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్ ఆర్ఐ విభాగానికి చెందిన నాయకుడు భువ నేశ్వర్ డ్డెని ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ డ్డె పరామర్శించారు. ఆయన తల్లి శోభమ్మ దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళుర్పించారు. అలాగే, అనారోగ్యంతో బాధపడతున్న యాపర్ల గ్రామంలోని బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాములు, నాయకులు సత్యారెడ్డి, వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే విజయుడు

విగ్రహాలను ఆవిష్కరిస్తున్న పద్మశ్రీ మందకృష్ణమాదిగ, ఎమ్మెల్యే విజయుడు

అలం పుల్ చౌరస్తా, జూన్ 15 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసు కెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని పద్మశ్రీ మందకృష్ణమాదిగ, ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం ఉండవెల్లి మండలం కలు గొట్లే గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరా వ్పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే విజ యుడు, ఐజీ సుమతి ముఖ్యఅతి థులుగా హాజరై ఆవిష్కరించారు. ముందుగా అలం పుల్ చౌరస్తా నుంచి బైక్‌లపై ర్యాలీగా కలు గొట్లే గ్రామానికి చేరుకుని జెండావిష్కరించి డా క్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలను ఆవిష్కరిం చడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహనీయుల ఆశయాలను ప్రతి జ్కరూ ముందుకు తీసు క్లెలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కుర్వ పల్లయ్య

మాట్లాడుతున్న కుర్వ పల్లయ్య

గద్వాల, జూన్ 15 : జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరిక ట్టాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్రనాయకుడు కుర్వ పల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమా శంలో ఆయన మాట్లా డారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల నియంత్రణ చట్టానికి తూట్లు పొడిచి, పుస్తకాలు, డ్రస్సుల పేరుతో భారీ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరో పించారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలని, కానీ ఏ పాఠశాల కేటా యిం చడం లేదన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పాఠశాలలకు పర్మిషన్ లేకున్నా సెంట్రల్ సిలబస్ పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రతి విద్యాసంవత్సరం ఫీజులను ఇష్టారాజ్యంగా పెంచుతున్నారని ఇలా పెంచే యాజమాన్యాలపై చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేక పోతే పెద్దఎత్తున ఆందో ళలు చేపడ తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేశ్, మాదవ్, రంగస్వామి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గట్టు, జూన్ 15 : ఈనెల 16వ తేదీ సోమవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాసీల్దార్ మదన్ మోహన్ గౌడ్ ఆదివారం ప్రకటనలో కోరారు. మండలంలోని బోయలగూడెం రైతువేదికలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో రైతు నేస్తం కార్యక్రమాన్ని సీఎం రేవం త్‌రెడ్డి ప్రారంభించిన అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులనుద్దేశించి మాట్లాడనున్నా రన్నారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు హాజరుకావాలని తాసీల్దార్ కోరారు.

దేశంలో సీపీఐ పాత్ర లేని పోరాటం లేదు

- సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

వనపర్తి టౌన్, జూన్ 15 : దేశంలో సీపీఐ పాత్ర తో పోరాటం లేదని, ఎర్రజెండాను ఎవరు అంతం చేయలేరని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరా ములు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకుడు గోపాలకృష్ణ అధ్య క్షన ఆదివారం వనపర్తి పట్టణ మహాస భను నిర్వహించారు. ఈ మహాస భను ఆయన ముఖ్య అతి థా హాజరై మాట్లాడుతూ దేశంలో సీపీఐ ఆవిర్భవించిన వందేళ్లలో దేశ స్వాతంత్రం కోసం, తెలంగాణ విముక్తి కోసం, ప్రత్యేక తెలంగాణ కోసం సీపీఐ పోరాడి విజయం సాధించిందన్నారు. కష్ట జీవుల పక్షాన చట్టస భల్లో, బయట పోరాటాలు సాగించి అనేక చట్టాలను సాధించిందన్నారు. సీపీఐ పోరాటంతోనే భూ సంస్కరణ, పేదలకు ఇండ్లు, పింఛన్లు వంటి పథకాలు వచ్చాయన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోయందని కొందరు అంటున్నారని ఎర్ర జెండా శాశ్వతమని అన్నారు. ప్రపంచంలో కష్ట జీవుల శ్రమ దోపిడి ఉన్నంతకాలం ఎర్ర జెండా ఎగురు తూనే ఉంటుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో పాలకులు ఇచ్చిన హామీల అమలు కోసం పోరా డాలన్నారు. వనపర్తి జిల్లాలో పార్టీని మరింత బలో పేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లోకి , వార్డుల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసు కొని పోరాడితేనే పార్టీ విస్తృతం అవుతుందన్నారు. అందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు రమేశ్, ఎర్ర కుర్మయ్య, చిన్న కుర్మయ్య, పృథ్వీనాథం, జయమ్మ, శిరీషా, శ్రీదేవి, వెంకటమ్మ, ఎత్తం మహేశ్, శాంతయ్య, విష్ణు, చందు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఐ పట్టణ కార్యదర్శిగా రమేశ్

రమేశ్

వనపర్తి సీపీఐ పట్టణ కార్యదర్శిగా జె.రమేశ్ ఎన్నిక య్యాడు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన వనపర్తి టౌన్ మహాస భలో రమేశ్‌ను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవి థంగా సహాయ కార్యదర్శిగా గోపాల కృష్ణను ఎన్నుకున్నారు. 9మంది సభ్యులతో పట్టణ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. పట్టణ కమిటీ సభ్యులుగా ఎర్ర కుర్మయ్య, చిన్న కుర్మయ్య, శివ, పృథ్వీనాథం, జయమ్మ, ఎత్తం మహేశ్, నరేశ్‌లను ఎన్నుకున్నారు. సీపీఐ పార్టీ బలో పేతానికి కృషి చేస్తామని పట్టణ కార్యవర్గం వెల్లడించింది.

సెటిల్ మెంట్ అడ్డాలుగా.. ఠాణాలు

- భూమి సమస్య పరిష్కరిస్తే సంభావనగా రూ.2 లక్షలు
- ఒక్కో సమస్యకు ఒక్కో రేటు నిర్ణయించిన పోలీసులు
- రూ.లక్షలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- వసూళ్లు వచ్చే స్టేషన్లలోనే.. ఉంటామంటున్న పోలీస్ సిబ్బంది

గద్వాల అర్బన్, జూన్ 15: జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లు సెటిల్‌మెంట్ అడ్డాలుగా మారుతున్నట్లు పెద్ద మొత్తంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి ఎంతలా అంటే.. సమస్య ఉంటే పోలీస్ స్టేషన్‌కు రండి.. సమస్యను తీర్చుతాం.. సమస్యను తీర్చినం దకు సంభావన పెట్టి పొడి అంటూ.. పోలీస్ శాఖలో కొందరు అధికారులు, సిబ్బంది నిర్మోహమాటంగా అడిగేస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి, మానవపాడు, అయిజ, ధరూర్, గద్వాల, ఇటిక్యాల, ఎర్రవల్లి, రాజోళి, శాంతినగర్, ఉండవల్లి తదితర పోలీస్‌స్టేషన్లలో భూ వివాదాలకు సం బంధించిన సమస్యలు పెద్ద మొత్తంలో ఉన్నట్లు తెలిసింది. వీటికి సంబంధించిన బాధితులు వారి సమస్యలను పరిష్కరించుకు నే దకు పోలీస్ స్టేషన్ల చు ట్టూ ణలు చేస్తూ.. సమస్య తీర్చాలంటూ మొర పెట్టుకుంటున్నారు. బాధితుల సమస్యలను ఆసరాగా చేసుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఒక్కో సమస్యకు ఒక్కో రేటు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు విని పిస్తున్నాయి. ఈ క్రమం కేటీదొడ్డి మండలంలోని గువ్వల్‌దిన్నె గ్రామం పరిధి ఓ తం డాలోని పొలానికి సంబంధించి రెండు వర్గాలు కొన్ని రోజులుగా ఘర్షణ పడినట్లు తెలిసింది. దీనిలో వర్గం పొలానికి సంబంధించిన పాస్‌బుక్, కాస్త రికార్డులో తన పేరు ఉంది. మరో వర్గానికి ఎలాంప త్రాలు లేకున్నా పొలం తమదేనని అవతలి వర్గంపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. దౌర్జన్యం చేసే వారికి పోలీస్ అధికారుల నుంచి పూర్తి సహకారం అందడంతో అవతలి వర్గంపై చిటికి మాటికి దాడులు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోప ణ ఉన్నాయి. ఈ క్రమంలో పొలం మీకు రావాలంటే పోజిషన్ సర్టిఫికెట్ తీసు కొని దాని ఆధారంగా ఆ పొలాన్ని నీకు వచ్చే విధంగా చేస్తామంటూ పోలీస్ శాఖలో ఓ సిబ్బంది దౌర్జన్యం చేసే వ ర్గానికి పూర్తి సహకారం చేస్తున్నట్లు పుకార్లు విన బడుతున్నాయి. ఆ పొలం దక్కిం [illegible] కు [illegible] వర్గం సభ్యులు కోరగా.. అం [illegible] లు రూ.3ల క్షలు డిమాండ్ చేయగా చివరికి రూ.2ల క్షలకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఈ 2ల క్షల్లో కూడా స్టేషన్‌లో పనిచేసే కీలక వ్యక్తులకు మాత్రమే ముడుపులు. అలాగే రంగా పురం గ్రామ శివారు ప్రాంతంలో కూడా పట్టా భూమిపై మరో వ్యక్తి దౌర్జన్యం చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేయగా.. బాధితుడు నిస్సహాయస్థితిలో పురు గు మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ వ్యవ హలంలో కూడా రూ.లక్ష వరకు ఒప్పందం చేసుకున్నట్లు పుకా ర్లు విని పిస్తున్నాయి. గెట్టు పంచాయితీ మొదలు కొని అన్ని పంచాయితీల్లో పోలీసులు తలదూర్చి డబ్బు వసూళ్లు చే స్తున్నారన్న విమర్శలు [illegible]న్నాయి. ఇదిలా ఉం డగా ఆ స్టేషన్ లో ఓ సిబ్బందిని అయిజ పోలీస్‌స్టేషన్‌కు [illegible] చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు [illegible] చేసినట్లు సమాచారం. అం దుకు సంబం[illegible]న ఆర్డర్ కాపీ స్టేషన్‌కు వచ్చి దాదాపు [illegible]జులు కావస్తున్నా సదరు సిబ్బంది ఈ స్టేషన్ [illegible]చి వేరే స్టేషన్‌కు వెళ్లేందుకు సుముఖంగా లేనట్లు [illegible]ంది. ఈ స్టేషన్‌లో ఆ సిబ్బందికి రాజభోగాలు [illegible]యని.. ఈ స్టేషన్‌లో ఆ సి బ్బంది ఏం [illegible]తే...అదే శాసనంగా అవుతుందని, [illegible]ంటి స్టేషన్ వదిలి మరో స్టేషన్‌కు ఎలా [illegible]ను.. ఈ స్టేషన్‌లోనే విధు లు నిర్వర్తిస్తా [illegible]లు.. సంబంధించిన వ్యక్తులతో స దరు సిబ్బంది చర్చించడం కొసమెరుపు. అలాగే మానవపా డు మండలంలో ఓ గ్రామంలో పొలం ఒక్కరిది.. రికార్డు మ రొకరిది ఉండగా ఈ విషయంలో పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. గద్వాల, మల్దకల్ గెట్టు పంచాయితీల్లోనూ సిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లు తెలిసింది. అయిజ, ఉండవెల్లి, గట్టు, రాజోళి మండలాల్లోనూ బాట విషయంలో రైతుల మధ్య సెటిల్‌మెంట్లు చేయించి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

బీజేపీ పాలనలో దిగజారిన దేశప్రతిష్ట

- సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ

రేమద్దులలో సీపీఎం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఆపార్టీ రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ

పాన్‌గల్, జూన్ 15 : విద్వేశాలు, ఉద్రిక్తతలే మోదీ ఆయుధాలని, బీజేపీ పాలనలో దేశప్రతిష్ట దిగ జారిపోయి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందని సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. మండలంలోని రేమద్దులలో వీపన్‌గండ్ల, చిన్నంబావి, ఏదుల మండలాలకు సంబంధించి పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఆదివారం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. కార్య క్రమానికి సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. రాష్ట్రం, దేశంలో ప్రజలు ఎన్నోరకాల సమస్యలతో సతమతమ వ్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను గాలికివదిలేసిందని, పథకాలపేరుతో ప్రజలను మభ్య పెడుతుందన్నారు. కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్‌తో విధ్వంసం సృష్టించేలా ప్రయత్నం చేస్తుందన్నారు. ఒకవైపు పాకిస్తాన్‌తో యుద్ధం ఆపి, చర్చలు చేస్తామని చెబుతూ అదే భారత డేంలో మావో యిస్టులపై నిర్బంధంగా ఎన్‌కౌంటర్లకు పాల్పడుతుందన్నారు. అదేవి థంగా ఇజ్రాయిల్ మారణహోమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని, ఈనెల19వ తేదీన చేపట్టనున్న పాలస్తీనా సంఘీభావ దినాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమా శంలో సీపీఎం జిల్లా కార్యవర్గస భ్యులు కామ్రేడ్ ఎండీ.జబ్బార్, జి.వెంకటయ్య, మహా బూబ్‌షా, వేణుగోపాల్, దేవేందర్, వెంకటేశ్, భగత్, వెంకటయ్య, కవిత, చిట్టెమ్మ, రాణి, కమలాకర్, రాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాటలతో కాలయాపన చేస్తున్న సీఎం

- సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నేతల ఆరోపణ

అమరచింతలో మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నేతలు

అమరచింత, జూన్ 15: సీఎం రేవం త్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెం టీలను గాలికి వొదిలి రోజుకు మాట చెబుతూ మాటలతో కాలయాపన చేస్తున్నాడని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ మండల కార్యదర్శి రాజన్న, పట్టణ కార్యదర్శి మస్లామని ఆరో పించారు. మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక పోవడంతో పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని వాటి పరిస్కారానికి అధికారులు చొరవ తీసు కోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవం త్‌రెడ్డి అధికారం చేపట్టి 18నెలలు గడిచినా ఆరు గ్యారెం టీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు కాలేదన్నారు. మహి ళలకు రూ.2500పంపిణీ, ఆసరా పింఛన్ల పెంపు, స్కూటీల పంపిణీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ఆరో పించారు. వీటిని కప్పి పుచ్చుకోవ డానికి సీఎం రేవం త్‌రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టించే పనిలో భాగంగా జూన్ 2వ తేదీన అట్టహాసంగా ప్రారం భించిన రాజీవ్ యువవికాసం పేరుతో ఇస్తామన్న సబ్సిడీ రుణం, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు ఒక్కరికీ రాలేదని ఆరో పించారు. కనీసం ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు సెల క్ష్ చేసిన లబ్ధిదారుల పేర్లను ప్రకటించికుండా మాటలతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని అమలు చేయకుండానే మరోసారి అరచేతిలో వైకుంఠం చూపి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తుందని ప్రజలు గ్రహించాలని సూచించారు. సమావేశంలో మాస్‌లైన్ పార్టీ నాయకులు రాజు, సామేల్, విజయకుమార్, ఆనంద్ ఉన్నారు.

కుక్కల దాడిలో లేగదూడ మృతి

అయిజ, జూన్ 15 : అప్పుడే జన్మించిన లేగదూడపై ఊరకుక్కలు దాడి చేయడంతో మృతి చెందిన ఘటన అయిజ పట్టణంలో చోటు చేసుకున్నది. పట్టణానికి చెందిన ఓ ఆవు ఆదివారం తెల్లవారు జామున లేగ దూడకు జన్మనిచ్చింది. అటుగా ఎవరు లేక పోవడంతో ఊరకుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో దూడ మృత్యువాత పడింది. మృత్యువాత పడిన లేగదూడను చేసి పీక్కుతిన్నాయి. అయిజ పట్టణంలో కుక్కలు విచ్చల విడిగా సంచారిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. పశువులతోపాటు పిల్లలు, పెద్దలు అని చూడకుండా దాడులు చేస్తున్నాయని, దీంతో ప్రజలు బేంబేలెత్తిపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల దూరప్రాం తాలకు తరలించాలని కోరుతున్నారు.

హిందూధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

గద్వాలటౌన్, జూన్ 15 : హిందూధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని వీహెచ్‌పీ అధ్య క్షుడు ఫణిమోహన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యవర్గ సమా శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్య క్షుడిగా ఫణిమో హన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా ఆనంద్, ఉపాధ్య క్షులుగా బ్రహ్మే శ్వర్ డ్డె, మరిడి శ్రీకాంత్, జయశ్రీ, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, వెంకటేశ్, మల్లే శ్వర్ డ్డె, ఎన్నుకున్నారు. పరిషత్ వివిధ ఆయామాలకు సంయోజకులుగా మల్లికార్జునసాక్‌రే, తిరుపతిమణి, విజయ్‌కుమార్, వెంకటేశ్‌లతో పాటు సంపర్క ప్రముఖ్‌లుగా అల్లూరి రామా, విశ్వసంపర్ ప్ర ముఖ్‌గా ఈశ్వరయ్యలు ఎంపిక య్యారు.

నాసిరకంగా బీటీ రోడ్డు నిర్మాణం

పెచ్చులూడిన ముచ్చోనిపల్లి బీటీ రోడ్డు దృశ్యం

గట్టు, జూన్ 15 : మండలంలోని ముచ్చోనిపల్లి రిజర్వాయర్ కింద ఐదు కిలోమీటర్ల పరిధిలో నాసిరకంగా బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్య క్షుడు మాచర్ల ప్రకాశ్ ఆరోపించారు. నిర్మాణం చేపట్టిన బీటీ రోడ్డును ఆయన ఆదివారం పరి శీలించారు. ఈ సందర్భంగా పెచ్చులుగా ఊడుతున్న బీటీ రోడ్డును చూయించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ సంబంధింత కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డును నిర్మించాడని విమర్శించారు. పర్య వేక్షించాల్సిన అధికారులు పర్సంటేజీలు తీసుకుని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీనికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు.

తెలుగు సాహిత్య గవాక్షం శ్రీశ్రీ

శ్రీశ్రీకి నివాళులర్పిస్తున్న మహానీయుల స్ఫూర్తి వేదిక నేతలు

వనపర్తి టౌన్, జూన్ 15 : తెలుగు సాహిత్య గవాక్షం, తెలుగు కవి త్వాన్ని రక్షించిన అభ్యుదయ కవి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కవితా వైతా ళికుడు, విప్లవ కవిత చోదకుడు శ్రీశ్రీ 42వ సందర్భంగా మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ మానవుడే నా సందేశం, మను ష్యుడే నా సంగీతం అని ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. తెలుగు సాహి త్యాన్ని మరో మలుపు తిప్పిన మహాకవి అని, ఆయన రచించిన మహాప్రస్థానం 1950లో పుస్తక రూపం దరించిందని, 1955లో అభ్యుదయ రచయితల సంఘానికి అధ్య క్షుడయ్యా రని గుర్తుచేశారు. సాహితీ సృష్టికి, కావ్యానికి 1966లో సోవియెట్ భూమి నెహ్రూ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, శ్రీ రాజలక్ష్మీ ఫౌండేషన్ వారి మొదటి అవార్డును శ్రీశ్రీ దక్కిం చుకున్నా రన్నారు. తెలుగు సాహిత్యాన్ని శాసించిన శ్రీశ్రీ దోపిడీపై పోరా డాలని పీడిత ప్రజలెన్నుతట్టి తన కవిత్వంతో దిశానిర్దేశం చేశారని, మహాప్రస్థానం తెలుగు సాహిత్యంలో ఒక విప్లవాన్ని సృష్టించిందని పోదాం పోదాం పైపైకి కదం తొక్కుతూ పదం పాడుతూ, నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అనే రచనలు, సాహిత్యంతో ప్రజల్లో చైతన్యాన్ని నింపారని అన్నారు. తన కలంతో , గళంతో జనచైతన్యం కోసం శ్రీశ్రీ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కవి పండితుడు గిరిరాజాచారి, వ్యాఖ్యాత నాయకంటి నర్సిం హా శ్మ, మహానీయుల స్ఫూర్తి వేదిక నేతలు చిలుక రవి, బాలేమియా, కుర్మయ్య, గద్వాల కృష్ణ, నర్సింహ,వెంకటస్వామి, పర మేశ్వరాచారి, శ్రీనివా స్ఠెట్టి, రఘునా థ్‌రెడ్డి, పుల్లా డ్డె, గంధం శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతువేదికలకు వీడియో యూనిట్లు పంపిణీ

- ఏవో రవికుమార్

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 15 : మండలంలోని రెండు రైతు వేదికలకు వీడియో యూనిట్లు మంజూ రైట్లు ఆదివారం ప్రకటనలో ఏవో రవికుమార్ తెలిపారు. మండలంలోని ధర్మవరం, వేముల గ్రామాల రైతు వేదికలకు వీడియో యూనిట్లు మంజూరయ్యాయన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం 4గంటలకు సీఎం ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులతో ముఖాముఖి కార్య క్రమంలో పాల్గొం టారని తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం 10నుంచి 11 గంటల వరకు రైతులకు హైదరా బాద్ వ్యవసాయశాస్త్రవేత్తల ద్వారా అవగాహన కార్య క్రమం ఉంటుందని తెలిపారు.

వెలగని వీధి లైట్లు

- నెలలు గడుస్తున్నా.. పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మల్దకల్ లో వెలుగని వీధిలైటు

మల్దకల్, జూన్ 15 : సర్పం చు పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయ తీలు ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్లాయి. మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో వీధిలైట్లు వెలగక ప్రజలు రాత్రి వెళ్లల్లో ఎన్నో ఇబ్బం దులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు సమస్యల గురించి పట్టించుకునే పాపాన పోలేదని విమర్శలు ఉన్నాయి. ప్రజలు అడిగినా కార్యదర్శులు తమ వద్ద డబ్బులు లేవని అలాగే గ్రామ పంచాయతీ కార్యాల యాల్లో నిధులు లేవని ప్రస్తుతం చిన్న చిన్న పనులకు తమ సొంత డబ్బులు పెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం వానకాలం దృష్ట్యా వర్షాలు కురుస్తున్నాయని రాత్రి వెళ్లల్లో బయటకు వెళ్లాలంటే భయంతో వణికి పోతున్నట్లు ప్రజలు వాపో యారు. మండల కేంద్రంలో పలు వీధుల్లో నెలలు గడుస్తున్నా వీధుల్లో వీధి లైట్లు వెలగడం లేదని ఈ విషయంపై గ్రామ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు పెట్టినప్పుడు వీధిలైట్లపై అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టిం చకొని వీధి లైట్లు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మండల కేంద్రంలోని పలు వీధుల్లో వీధిలైట్లు వెలడగం లేదని గ్రామ కార్యదర్శి తిరుమలయ్యను వివరణ కోరగా రెండు రోజుల్లో వీధి లైట్లు వేయిస్తానని తెలిపారు.

మంత్రిని కలిసిన నడిగడ్డ మత్స్య సంఘం నాయకులు

అలంపూర్, జూన్ 15: ఇటీవల మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరిని అలంపూర్, గద్వాల నియోజకవర్గ నాయకులు ఆదివారం హైదరాబా డ్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నడిగడ్డ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా మత్స్య పారిశ్రా మిక సహకార సంఘం జిల్లా చైర్మన్ తెలుగు గోపాల్, వైస్ చైర్మన్ మద్దిలేటి, డైరెక్టర్ రాముడు, రంగన్న, నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి అలం పుల్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి చిత్ర పటాలను బహూకరించారు.

రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

పాన్‌గల్, జూన్ 15 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెట్టు బడి సాయం పథకం కింద రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో రా